మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :106 ఎడిటర్: గొడిశాల సోమయ్య గురువారం 12-09-2024 పేజీలు :4 వెల : 2రూ




## ఆక్రమించిన చెరువులను అప్పగించండి

### లేదంటే ఉన్నపళంగా నేలమట్టం చేస్తాం: రేవంత్‌రెడ్డి

**నమస్తే హైదరాబాద్ :** దుర్మార్గులు ఆక్రమించిన చెరువుల వల్లనే ఇవాళ వరదలు వస్తున్నాయి.. అందుకే హైడ్రాను ప్రారంభించామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నాలాల ఆక్రమణలతో ఉప్పెనలా వరదలు వస్తున్నాయి. దీంతో పేదల ఇళ్లు మునుగుతున్నాయి. చెరువులను ఆక్రమణల నుంచి విడిపించేందుకే కట్టుబడి ఉన్నానని సీఎం స్పష్టం చేశారు. ఆక్రమించిన వాళ్లలో ఎంత గొప్ప వాళ్లు ఉన్నా వాళ్లు చెరువులను వదలక తప్పదని హెచ్చరించారు. ఆక్రమించిన చెరువులను మీరే వదలండి, గౌరవంగా పక్కకు తప్పుకొని నీటి పారుదల శాఖకు అప్పజెప్పండి. లేకపోతే ఉన్నపళంగా నేలమట్టం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణ పోలీసు అకాడమీలో కొత్తగా ఏర్పాటు చేసిన క్రీడా భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన అందులోని ఇండోర్ స్టేడియంలో కాసేపు షటిల్ ఆడారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని, ఈ వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు ఆక్రమణలు తొలగించి మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేస్తామని సీఎం తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతంలోని పేదల ఆక్రమణలు ఉన్నాయి. వారి పట్ల ప్రభుత్వం మానవతా ధోరణితో వ్యవహరిస్తుందన్నారు. మూసీ వెంట ఉన్న 11 వేల మంది బాధితులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టించి ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన పవన్ కల్యాణ్ సీఎంతో సమావేశమయ్యారు. తెలంగాణ వరద బాధితుల కోసం పవన్ కోటి రూపాయల చెక్‌ను రేవంత్‌కు అందించారు. తెలంగాణ సీఎం ప్రత్యేక నిధికి ఈ విరాళాన్ని ప్రకటించిన పవన్ కల్యాణ్ బుధవారం సీఎంను కలిసి చెక్ ను అందజేశారు. ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో వరద సహాయక చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మధ్య మధ్య మాటామంతీ జరిగింది. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు.కాగా.. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇటు తెలంగాణ.. అటు ఆంధ్రప్రదేశ్ రెండు ప్రాంతాల్లోనూ వరద బీభత్సం సృష్టించింది. ముఖ్యంగా మహబూబాబాద్ తోపాటు ఖమ్మం.. విజయవాడ నగరాల్లో వరద బీభత్సం సృష్టించింది. ఖమ్మంలో మున్నేరు, విజయవాడలో బుడమేరు బీభత్సం సృష్టించాయి.. విజయవాడలో కొన్ని కాలనీలు నీటమునిగాయి.. లక్షలాది మంది ప్రభావితమయ్యారు.. చాలా మందిని రెస్క్యూ చేసి కాపాడారు. భారీ వర్షాలు, వరదలకు తెలంగాణలో 33 మంది మరణించగా.. ఆంధ్రప్రదేశ్ లో 46 మంది మృతి చెందినట్లు ప్రభుత్వాలు వెల్లడించాయి..కాగా.. వరదల సమయంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన ఉదారతను చాటుకున్నారు.. ఏపీకి, తెలంగాణకు చెరొక కోటి రూపాయల చొప్పున ప్రకటించారు. అంతేకాకుండా.. ఏపీలో వరదలో చిక్కుకున్న 400 పంచాయతీలకు%ూ% 4కోట్ల విరాళం ప్రకటించారు. ఒక్కొక్క పంచాయతీకి ఒక్కొక్క లక్ష చొప్పున అందజేశారు. ఇలా మొత్తంగా రూ.6 కోట్లను వరద బాధితుల కోసం ప్రకటించారు. ఇటీవల చంద్రబాబును కలిసి ఈ విరాళాన్ని అందజేశారు.

## వారి కోసం త్యాగం చేసిన పోలీసులు




**నమస్తే హైదరాబాద్ :** సైనిక్ స్కూళ్ల తరహాలో పోలీసు ఉద్యోగుల పిల్లలకు ప్రత్యేక స్కూళ్ళు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి తెలంగాణ పోలీస్ అధికారుల సంఘం ధన్యవాదాలు తెలిపింది. ప్రతి విషయంలో ప్రత్యేక తరహా పాలన చూపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన ఎస్ఐ పాసింగ్ అవుట్ పరేడ్‌లో ఈ ప్రకటన చేశారు. యాభై ఎకరాల స్థలంలో హైదరాబాద్, వరంగల్‌లో అత్యంత ఆధునికంగా స్కూళ్ళను నిర్మిస్తామని ప్రకటించారు. అందులో హెూం గార్డు నుండి డీజీపీ స్థాయి వరకు తమ పిల్లలను చదివించుకోవచ్చున్నవారు.పోలీసు ఉద్యోగుల పట్ల తమ ప్రేమను చాటుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు పోలీస్ ఉద్యోగ సంఘాల నేతలు. ఈ సందర్భంగా వరద బాధితులకోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి పోలీసు ఉద్యోగుల ఒకరోజు వేతనం 11,06,83,571 రూపాయలను పోలీసు అధికారుల సంఘం తరఫున, డీజీపీ జితేంద్ర ఆధ్వర్యంలో చెక్కును ముఖ్యమంత్రికి అందజేశారు. ధన్యవాదాలు తెలిపారు. కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు పెద్ద మనసుతో ముందుకు వచ్చిన పోలీసులను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలతో ప్రజలు కకావికలం అయ్యారు. వరదల ధాటికి పదుల సంఖ్యలో మరణాలు సంభవించాయి. వేల మంది నిరాశ్రయులయ్యారు. సర్వం కోల్పోయి నిస్సహాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునేందుకు పలువురు సినీ, రాజకీయ, ఇతర ప్రముఖులు ముందుకు వచ్చారు. వరద బాధితుల కోసం భారీగా విరాళాలు ప్రకటించారు. ఈ క్రమంలోనే వరద బాధితుల కష్టాలను చూసి చలించిపోయిన తెలంగాణ పోలీసులు సైతం అంటూ ముందుకు వచ్చారు. తమ ఒక్క రోజు వేతనాన్ని విరాళంగా ప్రకటించి మరోసారి పెద్ద మనసు చాటుకున్నారు.

## సెప్టెంబర్ 17కు కొత్త పేరు పెట్టిన రేవంత్ సర్కార్..



**నమస్తే హైదరాబాద్ :** సెప్టెంబర్ 17 అనేది తెలంగాణ చరిత్రలో ఎప్పుడూ గుర్తుండిపోయే రోజు. ఏళ్ల తరబడి నిజాం పాలనలో ఉన్న తెలంగాణ.. నిరంకుశత్వాన్ని తెంచుకుని ప్రజాస్వామ్యంలో కలిసిన రోజు. 1948 సెప్టెంబర్ 17వ తేదీన హైదరాబాద్ సంస్థానం.. భారతదేశంలో కలిసిన రోజు. అయితే ఈ సెప్టెంబర్ 17వ తేదీ అనేది ప్రతీ సంవత్సరం తెలంగాణలో అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర మాటల యుద్ధానికి దారి తీస్తూనే ఉంటుంది. ఏ పార్టీ అధికారంలో ఉన్న సెప్టెంబర్ 17వ తేదీ విషయంలో మాత్రం.. ఈ రచ్చ తప్పడం లేదు. ఇక ఈ రోజును ఒక్కో పార్టీ ఒక్కో విధంగా జరుపుకుంటూ ఉంటుంది. దీంతో జనాలు మాత్రం ఏం చేయాలో అర్థం కాకఈ నేపథ్యంలోనే తాజాగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఈ సెప్టెంబర్ 17 ఏర్పాట్లపై సంచలన నిర్ణయం తీసుకుంది. ఆ రోజును తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వ నిర్ణయించింది. ఈ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. ఇక రాష్ట్రంలోని మిగితా 32 జిల్లాల్లో కూడా మంత్రులు జెండాలు ఎగురవేసి.. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని జరపనున్నారు. ఈ క్రమంలోనే 32 జిల్లాల్లో జెండా ఆవిష్కరించే ప్రజాప్రతినిధుల పేర్లను ప్రభుత్వం ఖరారు చేసింది.గత కొన్ని ఏళ్లుగా సెప్టెంబర్ 17 నిర్వహణపై తెలంగాణలో తీవ్ర వివాదం నెలకొంటున్న విషయం తెలిసిందే. సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా పేర్కొంటూ హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర ప్రభుత్వం అధికారక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ.. సెప్టెంబర్ 17ను జాతీయ సమైక్యతా దినోత్సవంగా జరిపింది.

## ఆయుష్మాన్ భారత్‌లో 70 ప్లస్ వయసు ఎంట్రీ..



**నమస్తే హైదరాబాద్ :** ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం సంచలన నిర్ణయం తీసుకుంది. బుధవారం(సెప్టెంబర్) సాయంత్రం 5 గంటలకు మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 70 ఏళ్లు పైబడిన వారిని ఆయుష్మాన్ భారత్‌లో చేర్చాలనే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు బీజేపీ తన మేనిఫెస్టోలో ఈ హామీని చేర్చింది. ఈ హామీ మేరకు కేబినెట్‌లో ఈ ప్రతిపాదన తీసుకువచ్చారు. ధనిక, పేద అనే భేదం ఉండదు, ప్రతి ఒక్కరూ దాని పరిధిలోకి తీసుకురానున్నారు. ప్రస్తుతం ఆయుష్మాన్ భారత్ పథకం కింద అర్హులైన కుటుంబాలు ఏటా రూ.5 లక్షల వరకు ఉచితంగా చికిత్స

2లో

## కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ ఫైర్..



**నమస్తే హైదరాబాద్ :** హిమాచల్ ప్రదేశ్‌లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ.. గ్యారంటీలు అంటూ ప్రజలపై పథకాల వర్షం కురిపించింది. తీరా ఎన్నికల్లో గెలిచాక.. ఆర్థిక నష్టాల కారణంగా హామీలను తీర్చడం భారంగా మారింది.. దీంతో హిమాచల్ లోని కాంగ్రెస్ సర్కార్ గంజాయి సాగుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. గంజాయి సాగు ద్వారా ఏడాదికి రూ.2000 కోట్లు సమకూరుతాయని అంచనా వేసింది.. హిమాచల్ ప్రదేశ్లో గంజాయి సాగు

2లో

# ఆయుష్మాన్ భారత్‌లో 70 ప్లస్ వయసు ఎంట్రీ..

పొందుతున్నాయి. ఇంతకుముందు, పార్లమెంటులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగం సందర్భంగా, 70 ఏళ్ల అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారికి కూడా ఆయుష్మాన్ భారత్ సౌకర్యాలను పొందుతారని పేర్కొన్నారు. ప్రస్తుతం 55 లక్షల మంది అభ్యర్థులకు ఆయుష్మాన్ భారత్ ఉచిత సేవలు అందిస్తున్నారు. జాతీయ ఆరోగ్య విధానం కింద కేంద్ర ప్రభుత్వం 2017లో ఈ పథకాన్ని ప్రారంభించింది. అయితే, పశ్చిమ బెంగాల్‌తో సహా అనేక రాష్ట్రాలు ఈ పథకాన్ని ఆమోదించడానికి నిరాకరించాయి. రాష్ట్రంలో తమ సొంత పథకాలను అమలు చేస్తున్నాయి. ఈ పథకం కింద, దేశవ్యాప్తంగా గుర్తించిన ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స అందించడం జరుగుతుంది. ఈ పథకం కింద అడ్మిషన్‌కు 10 రోజుల ముందు తర్వాత వైద్య ఖర్చులు చెల్లించే నిబంధన కూడా ఉంది

# కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ ఫైర్..

చేయాలన్న నిర్ణయంపై శాసనసభలో చర్చ నిర్వహించింది. కమిటీ నివేదికను శాసనసభలో ప్రవేశపెట్టగా సభ్యులు ఏకగ్రీవ ఆమోదం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నిర్ణయంపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు వేస్తూ ట్వీట్ చేశారు.హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం నియంత్రిత పద్ధతిలో గంజాయి సాగు చేయాలని నిర్ణయించడాన్ని తప్పుబట్టారు %దీ=ా% వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. గ్యారెంటీలు అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలతో గంజాయి సాగు చేయించేందుకు సిద్ధపడటం సరికాదన్నారు. ఇంతకన్నా సిగ్గుమాలిన చర్య ఇంకోటి ఉండదని దుయ్యబట్టారు. గ్యారంటీలు అమలు చేయలేక గంజాయి సాగు చేయమంటారా?.. ఇది మీ పార్టీ జాతీయ విధానమా అంటూ ట్విటర్ వేదికగా కేటీఆర్.. రాహుల్ గాంధీని ప్రశ్నించారు.ముందుగా.. గంజాయి సాగు చేయాలని నిర్ణయించిన తర్వాత.. రెవెన్యూ శాఖ మంత్రి జగత్ సింగ్ నేగి నేతృత్వంలో శాస్త్రవేత్తలు, ఉద్యానవన నిపుణులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్పీకర్ ఒక కమిటీని ఏర్పాటు చేశారు. తాజాగా, కమిటీ నివేదిక శాసనసభలో ప్రవేశపెట్టగా ఏకగ్రీవ ఆమోదం పొందింది. దీనికి ప్రతిపక్ష బీజేపీ సభ్యులు కూడా మద్దతు ఇవ్వడం విశేషం.. అయితే, ఇదే విషయాన్ని%దీ=ా% వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తప్పుబట్టారు. ఇదేనా మీ పార్టీ జాతీయ విధానమా అంటూ ట్విటర్ వేదికగా రాహుల్ గాంధీని ప్రశ్నించారు కేటీఆర్..

# పిర్జాదిగూడ అభివృద్ధికి సహకరించండి..

## సిఎం రేవంత్ రెడ్డి ని కలిసిన మేయర్ అమర్ సింగ్...



మేడ్చల్ జిల్లా,మేడిపల్లి (నమస్తే హైదరాబాద్ ): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికోసం బుధవారం మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్ , మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి , డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మేయర్ అమర్ సింగ్ కలిశారు. మేయర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అమర్ సింగ్ సిఎం గారిని మొదటిసారి కలిశారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు, ఎస్ఎన్‌డీపీ పనుల కోసం నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పీర్జాది గూడ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి కి సహకరించాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ , మేడ్చల్ మున్సిపాలిటీ చైర్మన్ దీపిక నర్సింహారెడ్డి , బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ తదితరులు ముఖ్యమంత్రి గారిని కలిసారు.

# అంబటి లక్ష్మమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే మందుల సామేల్



నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 11) మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన అంబటి లక్ష్మమ్మ మరణించగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మందుల సామెల్ వారి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, జిల్లా నాయకులు,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాదులపై సారధి కళాకారుల అవగాహన సదస్సు

## సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షుడు గట్ట గల్ల సంజీవ

దేవరుప్పుల ( నమస్తే హైదరాబాద్): జనగామ జిల్లా కలెక్టర్ జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే బుధవారం దేవరుప్పుల మండల కేంద్రం గ్రామ పంచాయతీ దగ్గర సంస్కృతి సారథి జనగాం జిల్లా అధ్యక్షుడు గట్ట గల్ల సంజీవ

సీజనల్ వ్యాధులపై తీయనుకోవలసిన జాగ్రత్తలు. అలాగే వర్షకాలంలో ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వన మహోత్సవంలో భాగంగా. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటలని ప్రకృతిని కాపాడుకోవాలని సారథి కళాకారులు తమ ఆట పాటలతో ప్రజలను చైతన్యపరచడం జరిగింది. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తెలంగాణ సాంస్కృతిక సారథి జనగామ జిల్లా అధ్యక్షులు గట్టగల్ల సంజీవ కోరారు . ఈ కార్యక్రమంలో, కళాకారుల



టీం బాద్యులు,గట్టగల్ల సంజీవ,పిన్నింటి రత్నం,బానోత్ గణేష్,జనగామ శంకర్,కేమిడి కనకరాజు,పన్నీరు శ్రీనివాస్,కారుపోతుల సోమయ్య,సంజీవ్ నాయక్,బీజ్జురి చందు,స్వప్న,పద్మ,మమత,చామంతి,రంజాన్ భి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో కోతుల బీభత్సం.. వెంటపడి కరుస్తున్నవైనం.

## ఓ చిన్నారిని తీవ్రంగా గాయపరిచిన కోతులు.





దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)దేవరుప్పుల మండల వ్యాప్తంగా కోతులు బీభత్సం సృష్టిస్తూ హడలెత్తిస్తున్నాయి. కుక్కలను మించి కోతుల భయమే ప్రజలను వెంటాడుతోంది. దేవరుప్పుల మెయిన్ రోడ్ లో నివాసం ఉంటున్న ప్లైవుడ్ షాప్ యజమాని మారోజు నరేష్ రేఖ దంపతుల కుమార్తె సాన్వి అనే చిన్నారిని బుధవారం కోతులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. చికిత్స నిమిత్తం వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి ఇంజక్షన్లు వేయించారు. మండల కేంద్రం మిగతా గ్రామాలలో కూడా కోతుల బెడద తీవ్రంగా ఉన్నది. మహిళలు చిన్నారులు భయపడుతున్నారు. ఇంటి తలుపులు వేయడం మరిచారో ఇక అంతే సంగతులు కోతులు ఇళ్లలోకి చేరి వంట సామాగ్రి దుస్తులు ఆహార పదార్థాలు చిందర వందర చేస్తూ బీభత్సం సృష్టిస్తున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై వెళ్లాలంటే జంకుతున్నారు. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడానికి భయపడుతున్నారు. సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు,మండల అధికారులు ప్రభుత్వం స్పందించి కోతుల బెడద నివారణకు చర్యలు చేపట్టాలని దేవరుప్పుల మండల ప్రజలు కోరుతున్నారు.

# ఐదున్నర ఫీట్ల ఎత్తుతో తయారైన పసుపు గౌరమ్మ

## ఘనంగా జరిగిన జ్యేష్టా లక్ష్మీ పూజ



కాజీపేట్ సెప్టెంబర్ 11 (నమస్తే హైదరాబాద్ ) కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్కమూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో జేష్టాష్టమి సందర్భంగా.. జ్యేష్టా దేవి పూజను మహిళలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇంటింటి నుండి సేకరించిన పసుపును ఉపయోగించి ఐదున్నర ఫీట్లకు పైగా ఎత్తుతో. పెద్ద గౌరమ్మను తయారుచేసి అలంకరించి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అయినవోలు రాధాకృష్ణ శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో తెల్లవారుజామునే ఐదు గంటలకు మహిళలు గణపతి పూజ నిర్వహించి. ఆలయ ప్రదక్షిణ కావించి అనంతరము సామూహికంగా పాల్గొని. పెద్ద గౌరమ్మను తయారు చేశారు. ఆ తర్వాత పగలు 11.30 గంటలకు జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పూజను నిర్వహించుటకు బాధ్యత తీసుకున్న ఎనిమిది మంది కార్యకర్తలకు దీక్ష వస్త్రాలు ఇచ్చి కంకణ ధారణ చేశారు. పగలు పూజల ఇంచార్జి తుమ్మా శ్రీనివాస్ నేతృత్వంలో కులకర్ణి మహేష్ శర్మ ఆధ్వర్యంలో 8 మంది ముత్తైదులు పూజలు నిర్వహించడం జరిగింది. జ్యేష్టా దేవి పూజ చేయడం వల్ల సకల దరిద్రాలు తొలగుతాయని రాధాకృష్ణ శర్మ సిద్ధాంతి అన్నారు. ఈరోజు ప్రారంభమైన జ్యేష్టా దేవి పూజ రేపు సహస్ర గాజుల పూజతో, ఎల్లుండి కుంకుమ పూజలతో పూర్తి అవుతుందని వారు తెలియజేశారు. అమ్మవారిని దర్శించుకొనుటకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని, అమ్మవారి దర్శించి ఆశీస్సులు పొందవలసిందిగా ఆయన కోరారు. ప్రతి సంవత్సరానికి ఒకసారి జరుపబడే ఈ జ్యేష్టా దేవి పూజలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజానంతరం భక్తులు అన్నపూర్ణ భవన్లో అన్నదానంలో పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ



నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్ ) పీఏసీ చైర్మన్ గా నియమితులైన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ బుధవారం సీఎం రెడ్డిని సచివాలయంలో కలిశారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే గాంధీ పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా సీఎం రెడ్డి కొత్త బాధ్యతలు విజయవంతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే గాంధీకి సూచించారు.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పీఏసీ చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కి,ఐటీ ,శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట మియాపూర్ డివిజన్ గౌరవ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,రఘునాథ్ రెడ్డి,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, పృథ్వి గాంధీ తదితరులు ఉన్నారు.

# యూనివర్సిటీకిలకు పోరాట యోధుల పేరు పెట్టడం అభినందనీయం -ఎమ్మెల్యే సామేల్



, (నమస్తే హైద్రాబాద్ తిరుమలగిరి: ) తిరుమలగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి ఎమ్మెల్యే సామేల్ మాట్లాడుతూ హైదరాబాదులోని కోటి ఉమెన్స్ కాలేజ్ కు తెలంగాణ సాయుధ పోరాట వివరాలు వీరనారి చాకలి ఐలమ్మ పేరును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం అభినందనీయమని మహనీయుల పట్ల అంకితభావం గల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి హార్దిక అభినందనలు ఎమ్మెల్యే తెలియజేశారు. రాష్ట్రంలో మహనీయుల త్యాగాలను గుర్తెరిగి వారు త్యాగ ఫలితాలను స్వార్థకత చేయడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి విధి విధానాల పనితీరుకు నిదర్శనం అని వ్యాఖ్యానించారు. త్వరలో చేనేత యూనివర్సిటీ ఏర్పాటు చేసి దానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు నామకరణం చేయనున్నట్లు తెలిపారు. అంతే కాకుండా ప్రగతి భవన్ గత పాలకులు కంచుకోటగా ఏర్పాటు చేసుకొని అరాచక పాలన సాధించిన ప్రగతి భవన్ పేరును తొలగించి సామాజిక అభ్యుదయవాది పేరును నామకరణం చేయడం అక్కడ నుండి సుస్థిర పరిపాలన అందిస్తున్న రేవంత్ రెడ్డి పరిపాలన అభినందనీయమన్నారు. అదేవిధంగా తుంగతుర్తి నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధికి అన్ని విధాల సాయి శక్తుల పోరాడుతున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో శాలిగౌరారం మండలం ఆసిఫ్ రిజర్వాయర్ పూడికతీతతో 10 చెరువులను నింపినట్లు తెలిపారు. కేతిరెడ్డి కాల్వ ఆనకట్టుకు నిధులు వెచ్చించి తుంగతుర్తి మండలం గొట్టిపర్తి, ఇతర గ్రామాలకు సాగునీరు అందించేందుకు దోహద పడుతుందన్నారు. హైదరాబాదులో తరహా హైడ్రా జిల్లాల, మండల కేంద్రాల్లో సైతం వర్తింప చేయనున్నట్లు తెలిపారు. ఎవరైనా అక్రమ వెంచర్లు కట్టడాలు, ఎఫ్టిఎల్ పరిహార ప్రాంతంలో నిర్మాణాలు చేపడితే చర్యలు కూల్చివేతలు తప్పవన్నారు. తిరుమలగిరిలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను, ఓపెన్ మార్కెట్ షెడ్ గా మార్చనున్నట్లు తెలిపారు. ఆడిటోరియం చెరువు శిఖం భూముల్లో నిర్మిస్తుండగా పిల్లర్ల వరకు వచ్చు ఆగిన ఆడిటోరియాన్ని రద్దు చేస్తూ..నూతనంగా వేరే ప్రభుత్వ స్థలంలో కట్టనున్నట్లు తెలిపారు. మూసీ నదిలో ఇసుక తరలింపు ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నడుస్తుందన్నారు. బిక్కేరు వాగులో మాత్రం దోసెడు ఇసుకను సైతం తీయనీయనని, అవసరమైతే ప్రభుత్వంతో కొట్లాడైనా నిలిపివేయడానికిసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల హామీలు తెలిపిన ప్రకారం బిక్కేరులో దోసెడు ఇసుకను తరలిస్తే సహించేది లేదని అన్నారు. ఇండ్ల కట్టడాలకు కొన్ని షరతులతో విధి విధానాలను తహాశీల్దార్ల, ఎస్సైలను సమావేశపరిచి సమన్వయంతో ముందుకుపోనున్నట్లు తెలిపారు. తిరుమలగిరి మండలం అనంతారం బిక్కేరు నుండి అక్రమ ఇసుక రవాణా జరిగినట్లయితే ఉపేక్షించేది లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, ముఖ్యమంత్రితో తనకున్న చొరవతో నియోజకవర్గ అభివృద్ధికి సకల విధాలుగా ప్రయత్నిస్తున్నానని తెలిపారు. బుధవారం తిరుమలగిరి మండలంలోని గుండెపురి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తనిఖీ నిర్వహించారు. చుట్టూ ప్రహరీ గోడ లేక తరగతి గదుల్లోకి పాములు వస్తున్నాయని విద్యార్థులు తెలపడంతో ప్రహరీ గోడ మంజూరుకి అంచనాకు ఆదేశించడం జరిగిందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేష్ మున్సిపల్ చైర్పర్సన్ చాగంటి అనసూయ రాములు వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమిలాల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాలకుర్తి రాజయ్య సంకేపల్లి కొండల్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకర జనార్ధన్ కందుకూరు లక్ష్మయ్య మున్సిపల్ అధ్యక్షులు పేరాల వీరేష్ మైనార్టీ అధ్యక్షులు ఎండి ఆఫీస్ బత్తుల శ్రీనివాస్ పత్తేపురం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసే కార్యకర్తలు, నమ్మిన ఆశయం కోసం కట్టుబడిన పార్టీ బీజేపీ

- గ్రేటర్ లోనే అత్యధికంగా సభ్యత్వ నమోదు చేయించాలి
- కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్ ) శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి లో ఎస్ఆర్ కన్వెక్షన్ లో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి గారి అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ల ఆధ్వర్యంలో జరిగిన సంస్థాగత పర్వం బీజేపీ సభ్యత నమోదు కార్యక్రమంలో కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ గారు, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి గారు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రతీ ఒక్కరు ఓ ప్రజాప్రతినిదిగా మారి గ్రేటర్ హైదరాబాద్ లోనే అత్యధికంగా బిజెపి సభ్యత్వం నమోదు చేపించాలని అన్ని అన్నారు. దేశంలోనే అత్యధిక సభ్యత్వం గల పార్టీ బిజెపి పార్టీ నే నని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాల్సిన భాద్యత మీ అందరి పై ఉందన్నారు. తెలంగాణలో వ్యక్తుల కోసం కాకుండా, స్వచ్ఛమైన, నీతివంతమైన పాలన సాగాలంటే, బీజేపీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారు ప్రపంచ చిత్రపటం మీద భారతదేశ ఔన్నత్యాన్ని సగౌర్వంగా నిలబెట్టిన బిడ్డ నరేంద్రమోదీ గారు. దీనిని మరింత ముందుకు తీసుకుపోవాలంటే మోదీగారికి 400 సీట్లు ఇద్దామని కోరుకున్నాం కానీ. ఎక్కడో దారితప్పింది అని ప్రజలు అనుకుంటున్నారు. నెహ్రూ తరువాత మూడవసారి ప్రధాని అయిన వ్యక్తి నరేంద్రమోదీ గారు, అధికాంలోకి వచ్చిన పార్టీ బీజేపీ. బీజేపి లక్ష్యం పెట్టుకున్న 50 లక్షల సభ్యత్వం కావాలంటే ప్రతి ఇంటికి వెళ్ళాలని కోరుకుంటున్నా. నాయకులు సామర్థ్యం నాకు తెలుసు తెలంగాణలో అత్యధిక సభ్యత్వ నమోదు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో చేయాలని విజ్ఞప్తి చేస్తున్న. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి లోనీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కంటెస్టెంట్ కార్పొరేటర్లు, బూత్ కమిటీ ఇంచార్జిలు, బూత్ కమిటీ అధ్యక్షులు, శక్తి కేంద్రల ఇంచార్జిలు, డివిజన్ నాయకులు, బీజేవైఎం నాయకులు, యువ మోర్చా నాయకులు, మహిళా మోర్చా నాయకులు, కిసాన్ మోర్చా నాయకులు, ఎస్సీ మోర్చా నాయకులు, ఎస్టి మోర్చా నాయకులు, మైనారిటీ మోర్చా నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుల గణనను వెంటనే చేపట్టాలి

- రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలను స్వాగతిస్తున్నాం
- తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర








నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్) రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలతో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం వెంటనే సమగ్ర కుల గణన చేపట్టాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర డిమాండ్ చేశారు. కుల గణనను మూడు నెలల్లో నిర్వహించి నివేదిక సమర్పించాలని తెలంగాణ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం మంగళవారం ఆదేశాలు జారీ చేయడాన్ని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక, తెలంగాణ సగర సంగం రాష్ట్ర కమిటీగా స్వాగతిస్తున్నామని తెలిపారు. బీసీల లెక్కలు తేల్చాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాతుల శ్రీనివాస్ గౌడ్ కృషి అభినందనీయమని శేఖర్ సగర అన్నారు. ఆర్థికంగా రాజకీయంగా వెనుకబాటుకు లోనవుతున్న అనేక కులాల ప్రయోజనాల కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు మాట మారుస్తూ కాలయాపన చేస్తూ బీసీలను ఓట్ల కోసమే వాడుకుంటూ వదిలేస్తున్నారని ఆరోపించారు. భవిష్యత్తులో ఇక బీసీలు రాజ్యాధికారం వైపు పయనించే రోజులు ఆసన్నమవుతున్నాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కోసం 42% బీసీలకు రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాత ని స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని శేఖర్ సగర డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకొని ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వం మొండి వైఖరిని వేడి హైకోర్టు ఇచ్చిన ఆదేశానుసారం రాష్ట్రంలో వెంటనే సమగ్ర కుల గణన చేపట్టాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా ఇప్పటికైనా విధానాలను మార్చుకొని దేశవ్యాప్తంగా సమగ్ర కుల గణన చేపట్టి దామాషా ప్రకారం రిజర్వేషన్లను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే దేశవ్యాప్తంగా ఉద్యమం కొనసాగించడానికి బీసీలంతా ఏకమవడం ఖాయమని అన్నారు.

# పాత కక్షలతో వ్యక్తిని గొంతు కోసి దారుణంగా హత్య చేసిన దుండగులు



నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 11) పాత కక్షలతో వ్యక్తిని గొంతు కోసి చంపిన సంఘటన మండల పరిధిలోని ఢీ కొత్తపల్లి గ్రామ శివారులో జరిగింది. వివరాల్లోకి వెళ్తే స్థానిక ఎస్సై ఎమ్ ఐలయ్య తెలిపిన వివరాల ప్రకారం తిరుమలగిరి మున్సిపాలిటీకి చెందిన వనగండ్ల కిరణ్ కుమార్ వయస్సు 27 సంవత్సరాలు వృత్తి డ్రైవర్ అను వ్యక్తి ని మంగళవారం రోజు రాత్రి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు గొంతు కోసి చంపి ఢీకొత్తపల్లి గ్రామ శివారులో పర్సాయపెల్లి వెళ్ళు దారి ప్రక్కన ఎస్సారెస్పీ కాలువ ఒడ్డున చంపి పడేసారు పాత గొడవల కారణంగా కొత్తపల్లి శివారులో చంపి పడేశారనీ మృతుని అన్న వనగండ్ల సాయిబాబు తండ్రి అబ్బయ్య వయసు 32 సంవత్సరాలు వృత్తి డ్రైవరు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ఎం అయిలయ్య తెలిపారు . సంఘటన స్థలాన్ని సూర్యాపేట డిఎస్పి రవి పరిశీలించారు.

# గచ్చిబౌలిలో రేవ్ పార్టీని భగ్నం చేసిన పోలీసులు



నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్) గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో రేవ్ పార్టీని ఎస్ఓటీ పోలీసులు భగ్నం చేశారు. వారి నుంచి గంజాయి ప్యాకేట్స్, ఈ సిగరేట్, మద్యం స్వాధీనం చేసుకున్నారు. రేవ్ పార్టీ దగ్గర దొరికిన వారిని మాదాపూర్ ఎస్ఓటి పోలీసులు గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు గచ్చిబౌలి పోలీసులు. ఈ సందర్భంగా సీఐ ఆంజనేయులు మాట్లాడుతూ.. టీఎన్జీఓ కాలనీలో ఓ అపార్ట్మెంట్ లో పుట్టినరోజు పార్టీలో ఎస్ఓటీ పోలీసులు గంజాయి పట్టుకున్నారు అని తెలిపారు. మొత్తం 18 మంది ఉన్నారు.. అందులో 12 మంది యువకులు, ఆరుగురు అమ్మాయిలు ఉన్నారని తెలిపారు. ఇందులో స్టూడెంట్స్ ఎవరూ లేరని. అంతా మ్యుచువల్ ఫ్రెండ్స్.. మద్యంతో పాటు గంజాయి సేవిస్తూ బర్త్ డే వేడుకలు చేసుకుందాం అనుకున్నారు.. ఇక్కడ 40 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వెల్లడించారు. ఇక, 18 మందిని మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు తమకు అప్పగించారని సీఐ ఆంజనేయులు తెలిపారు. డ్రగ్ డిటెక్షన్ టెస్ట్ చేయగా.. ప్రదీప్, చరణ్, వరుణ్ అనే ముగ్గురు యువకులకు పాజిటివ్ వచ్చింది.. వరుణ్ అనే యువకుడు గంజాయి కొనుగోలు చేశాడు.. సాయి ఆదిత్య అనే యువకుడిది బర్త్ డే.. అమ్మాయిల్లో ఇద్దరు జూనియర్ ఆర్టిస్టులం అని చెప్తున్నారు.. యువకుల్లో ఇద్దరు రైల్వే కాంట్రాక్ట్ ఉద్యోగులు.. మిగతా వాళ్ళు ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తున్నారు అని గచ్చిబౌలి సీఐ ఆంజనేయులు వెల్లడించారు.

# జై గట్టు మైసమ్మ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



ఘట్కేసర్ సెప్టెంబర్ 11 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని, అంబేద్కర్ కూడలి వద్ద జై గట్టు మైసమ్మ ఆటో యూనియన్ వారి ఆధ్వర్యంలో 5వ రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ మురళి పావని జంగయ్య యాదవ్, మేకల దాస్ విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. సాయంత్రం విఘ్నేశ్వరుని నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తోక రాజు , ఏ రాజేష్, గుమ్మడి నరసింహ, ఎం రాజు, ఏ శ్రీను, ఎస్ శ్రీను, వై మైసాయ్య, సి హెచ్ విజయ్, మరియు ఆటో యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# తిరుమలగిరిలో కలకలం రేపిన యువకుడి హత్య

## గొంతు కోసి యువకుడి దారుణ హత్య



(నమస్తే హైద్రాబాద్ తిరుమలగిరి) తిరుమలగిరిలో కలకలం రేపుతున్న యువకుడి దారుణ హత్య సంఘటన. ఎవరో గుర్తు తెలియని వ్యక్తుల దాడిలో తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రం అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన వనగండ్ల కిరణ్ కుమార్,వయసు 29 మొదటగా తిరుమలగిరి సాయిబాబా గుడికి వెళ్లే దారిలో మృతుడికి దుండగులకు తోపులాట గొడవ జరిగినట్లు సమాచారం. నాగారం మండలం డి.కొత్తపల్లి ఎస్సారెస్పీ కాలువ సమీపంలో మృతదేహం పడవేసినట్లు దారి వెంబడి పోయేవాళ్ళు గుర్తించారు. పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలాన్ని పరిశీలించి గొంతు కోసి దారుణంగా హత్యగారించబడ్డాడని గుర్తించారు. సంఘటన స్థలాన్ని, మొదటగా గొడవ జరిగిన ప్రదేశాన్ని పోలీసులు డాగ్ స్క్వాడ్,క్లూస్ టీం లతో పరిశీలిస్తున్నారు. మృతుని ప్యాంట్ జేబులో కారు తాళంచెవి, కొన్ని డబ్బులు తెల్ల కాగితం లభించినట్లు పోలీసులు తెలిపారు. సూర్యాపేట డిఎస్పి జి రవి మృతుడు ఉన్న ప్రదేశాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేసుకొని విచారణ చేపట్టినట్లు తెలిపారు. దుండగుల కోసం ప్రత్యేక పోలీస్ బృందాలు రంగంలో దిగినట్లు,సంబంధిత ఏరియాల్లో ఏవైనా సీసీ కెమెరాలు ఉన్నాయా వీడియోలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. తిరుమలగిరి పట్టణ కేంద్రంలో ఒక్కసారిగా హత్య సంఘటన కలకలం రేపింది.

# తెలంగాణ మైన్స్,ఇసుక లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పందుల యాదగిరి గౌడ్



నమస్తే హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర మైన్స్,ఇసుక లారీ ఓనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా పందుల యాదగిరి గౌడ్ ని అసోసియేషన్ ఎన్నుకున్నది. ఈ సందర్భంగా యాదగిరి గౌడ్,విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధికి దోహదం చేస్తానని తనకు ఉపాధ్యక్ష బాధ్యత ఇచ్చినందుకు అసోసియేషన్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఆటోనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు సలీం,తెలంగాణ రాష్ట్ర సంక్షేమ సంఘం అధ్యక్షులు మంచిరెడ్డి రాజేందర్రెడ్డి,తెలంగాణ మైన్స్,సాండ్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సూర్వి దామోదర్ గౌడ్,ఆటోనగర్ న్యూ ఇసుక లారీ అడ్డ అధ్యక్షులు జగదీష్ యాదవ్,తెలంగాణ మైన్స్,సాండ్ ఓనర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడు మునుకుంట్ల అంజయ్య,తెలంగాణ మైన్స్,సాండ్ లారీ ఓనర్ అసోసియేషన్ కార్యదర్శి దుప్పెల్లి మధు,తెలంగాణ మైన్స్,సాండ్ లారీ ఓనర్ అసోసియేషన్ సోషల్ మీడియా కన్వీనర్ పెసర సుధాకర్ రెడ్డి,తదితరులు,పాల్గొన్నారు.

# కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి ఆశయాలను సాధిస్తాం

- ఉద్యమ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను నిర్మిద్దాం.
- పేర్ల నాగయ్య సిపిఐఎంఎల్ మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 11: కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి ఆశయాలను సాధిస్తామని, ఆయన ఉద్యమ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను నిర్మిద్దామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య అన్నారు. కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి వర్ధంతి సందర్భంగా ఈరోజు మండల కేంద్రంలోని కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి విజ్ఞాన కేంద్రం వద్ద, కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ పేర్ల నాగయ్య మాట్లాడుతూ, కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి పసునూరు గ్రామంలో జన్మించి, పీడిత ప్రజల కష్టనష్టాలను చూసి చలించి పోయేవాడు అని అన్నారు. ఆకలి దప్పులతో అల్లాడుతున్న పేద ప్రజలను కూడా పెట్టి ఎన్నో ప్రజా ఉద్యమాలను నిర్వహించాడని అన్నారు తన ఉపాధ్యాయ వృత్తిని మధ్యలోనే వదిలేసి పీడిత ప్రజా విముక్తి కోసం ఉద్యమ బాట పట్టాడని అన్నారు. పీడిత ప్రజా ఉద్యమాలను చూసి కంగుతున్నటువంటి నాటి నరహంతక సర్కారు ఒక ద్రోహి ఇచ్చిన సమాచారం మేరకు అరెస్టు చేసి బూటకపు ఎదురు కాల్పుల పేర చంపి వేసినారు అన్నారు. ఆయన మరణించినా,ఆయన ఆశయాల కోసం సిపిఎంఎల్ మాస్ లైన్ నిరంతరం కృషి చేస్తుంది అన్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న అహంకార పూరిత, మతోన్మాద రాజకీయాలను ఎదిరిస్తూ, పీడిత ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ఈనాటి విప్లవకారులపై ఉంది అని అన్నారు. అందుకోసం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నిరంతరము కృషి చేస్తుంది అన్నారు. అమరవీరుల ఆశయాలను మదిలోన తలచి, పీడిత ప్రజలతో మమేకమై కామ్రేడ్ సంజీవరెడ్డి గారు కలలు కన్న సమ సమాజం కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు వేర్పుల లక్ష్మయ్య, అరుణోదయ జిల్లా కన్వీనర్ గొడ్డలి నరసయ్య, పి వై ఎల్ జిల్లా నాయకులు వేరుపుల పరుశురాం, ఐఎఫ్టియు నాయకులు మామిడి సుధాకర్, పి వై ఎల్ నాయకులు ఎస్ కే యాకు బ్, ముజ్జిగ హుస్సేన్, నాయకులు బోయిన భాస్కర్,గుమ్మడోజు నారాయణ, ఎర్రబెల్లి వెంకన్న, ఎర్ర సాని అంజయ్య, కమటం బుచ్చయ్య, మల్లెపాక నాగయ్య, గుండాల లక్ష్మయ్య, జలగం వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



ధర్మసాగర్ ,సెప్టెంబర్ 11 (నమస్తే హైదరాబాద్) ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్బంగా ధర్మసాగర్ మరియు వెలేరు మండలాలకు చెందిన 72 మంది లబ్ధిదారులకు 72 లక్షల 8 వేల 352 రూపాయల విలువగల కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. ముఖ్యంగా వ్యవసాయాన్ని పండుగ చేయ డానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందులో భాగంగా రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమా, పంటల బీమా పథకాలతో రైతన్నలను ఆదుకుంటుందన్నారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఒక వైపు పెద్ద ఎత్తున రైతు రుణమాఫీ చేస్తునే మరో వైపు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో రెండు నెలల వ్యవధిలోనే 300 మంది లబ్ధి దారులకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేసామన్నారు. రైతు రుణమాఫీ ద్వారా ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 22 లక్షల మంది రైతుల ఖాతాలో 18 వేల కోట్ల రూపాయల నిధులు జమ చేయడం జరిగిందన్నారు. రుణమాఫీకి అన్ని అర్హత లు కలిగి ఉండి టెక్నికల్ కారణాల వల్ల లోన్ ఎకౌంట్లో డబ్బులు జమ కాని రైతులు ఆందోళన చెందవద్దని నెల రోజుల్లో దాదాపు నియోజకవర్గంలోని ఐదు లక్షల మంది రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తామని పేర్కొన్నారు. రెండు లక్షల పైగా రుణాలు తీసుకున్న రైతులకు కూడా రుణమాఫీ చేసేందుకు వివరణతో కూడిన గైడ్లైన్స్ త్వరలో రాబోతుందని తెలియజేశారు. నియోజకవర్గంలో అర్హులైన రైతులకు రుమాఫీ అందించే బాధ్యత నేను తీసుకుంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రైతు రుణమాఫీ విషయంలో కొందరు పనికట్టుకొని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, తప్పుడు ప్రచారాలు నమ్మొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డికి విప్లవ జోహార్లు

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండరి డేవిడ్ కుమార్



నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 11 బూటకపు ఎన్కౌంటర్లో అమరత్వం చెందిన కామ్రేడ్ దుబ్బాక సంజీవ రెడ్డి 26 వ వర్ధంతి సందర్బంగా పసునూరు గ్రామం స్టేజి వద్ద ఉన్న స్థూపం వద్ద సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మండరి డేవిడ్ కుమార్ జెండా ఆవిష్కరణ చేశారు. కా. దుబ్బాకసంజవ్ రెడ్డి చిత్ర పటానికి తన కుమారుడు దుబ్బాక కరుణాకర్ రెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఆనతరం డేవిడ్ కుమార్ మాట్లాడుతూ కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి గత 26 సంవత్సరాల క్రితం అమరుడైన నేటికీ అతని త్యాగాన్ని ప్రజలు మర్చిపోలేదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలిపెట్టి ప్రజల జీవితాలు చదవడానికి ఉద్యమ బాట పట్టాడని దొరలు,భూస్వాములు, పెత్తందారులకు వ్యతిరేకంగా ప్రధానంగా తుంగతుర్తి ప్రాంతంలో తన పోరాటాలు కొనసాగించాడని అన్నారు. ఈ క్రమంలో అతడు రహస్య జీవితాన్ని కూడా అనుభవించాడు. నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పరితపించేవాడు. శత్రువు దాడులను,రాజ్య హింసను ఎదుర్కొంటూ తను నమ్మిన సిద్ధాంతం కోసం పరితపించే త్యాగధనుడు అని కొనియాడారు. నేడు జరిగే ప్రజా ఉద్యమాలలో తన పోరాట స్ఫూర్తి సజీవంగానే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుట్ల సైదులు, పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, అరుణోదయ రాష్ట్ర కమిటీ సభ్యులు తడకమళ్ల సంజీవ్, రాజ్ కుమార్, ఖాసీం, తదితరులు పాల్గొన్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..